Y-77

# Entrance Examinations – 2020

## Ph.D. Telugu

**Time : 2 hours** **Max. Marks : 70**

| **Hall Ticket No.** |
|---|
| |

## INSTRUCTIONS FOR THE CANDIDATE

1. Write your Hall Ticket No. in the OMR Answer Sheet given to you. Also, write your Hall Ticket No. in the space provided above.

2. This Question paper consists of two parts : **Part – A** and **Part – B** contains with 35 Questions in each **Part.** OMR Answer sheet will be provided separately.

3. Each question carries **One mark** and there is **no negative marking.**

4. Answers are to be marked on the OMR Answer Sheet following the instructions provided thereon.

5. Please handover the **OMR Answer Sheet** at the end of the examination to the Invigilator. You may take the Question Paper after the examinations is over.

6. No additional sheet will be provided. Rough work can be done in the Question paper itself.

# Ph.D. Telugu

## PART - A

1. 'భారతం, ఆదిపర్వం మూడవ ఆశ్వాసం, 144వ పద్యం' అన్న ఉల్లేఖనం (Reference)ను 'భార. ఆది. 3. 144' అని ప్రచురించడం ఏ ఉల్లేఖన విధానానికి చెందుతుంది?

A) ఆక్స్ ఫర్డ్ ఉల్లేఖన విధానం
B) కేంబ్రిడ్జ్ ఉల్లేఖన విధానం
C) హార్వర్డ్ ఉల్లేఖన విధానం
D) కెనడియన్ ఉల్లేఖన విధానం

2. సప్తర్షిగణనం, ఖగోళ విజ్ఞానం ఆధారంగా భారతదేశ చరిత్రను పునర్నిర్మాణం చేసిందెవరు?

A) కోట వెంకటాచలం
B) ఆదిరాజు వీరభద్రరావు
C) చిలుకూరి నారాయణరావు
D) నేలటూరి వెంకటరమణయ్య

3. శాసనభాషను ఆధారంగా చేసుకొని తెలుగుభాషా పరిణామంపై పరిశోధన చేసినవారు?

i. కోరాడ మహాదేవశాస్త్రి
ii. లకంసాని చక్రధరరావు
iii. బూదరాజు రాధాకృష్ణ
iv. సి. స్వరాజ్యలక్ష్మి

A) (i), (iv)
B) (ii), (iii)
C) (i), (ii)
D) (i), (iii)

4. నన్నెచోడుని కుమారసంభవాన్ని వెలుగులోకి తెచ్చి, నన్నయకు పూర్వీకుడు నన్నెచోడుడని చెప్పింది?

A) కందుకూరి వీరేశలింగం
B) కొర్లపాటి శ్రీరామమూర్తి

C) మానవల్లి రామకృష్ణకవి D) గురజాడ శ్రీరామ మూర్తి

5. "సాహిత్యపరిశోధనా కళ:విధానం" గ్రంథకర్త ఎవరు?

A) పులికొండ సుబ్బాచారి B) గంగిశెట్టి లక్ష్మీనారాయణ

C) ఎస్.జయప్రకాష్ D) గంధం అప్పారావు

6. ఆకాంక్ష, యోగ్యత, సన్నిధి వాక్యానికి ఉండదగిన లక్షణాలు అని ప్రతిపాదించిన గ్రంథం?

A) తర్కసంగ్రహం B) వృత్తరత్నాకరం C) పాణినీయశిక్ష D) నిరుక్తం

7. ప్రక్రియా పరమైన సాహిత్య చరిత్రను రూపొందించిన తొలి సాహిత్య చరిత్రకారుడు

A) జి.వి. సుబ్రహ్మణ్యం B) ఆరుద్ర

C) కవిత్వవేది వేంకటనారాయణరావు D) కందుకూరి వీరేశలింగం

8. ఆంధ్రశబ్దచింతామణికి సంస్కృతంలో వ్యాఖ్యానం రచించిన వారిలో మొదటివారు

A) అహోబిలపండితుడు B) ఎలకూచి బాలసరస్వతి

C) అప్పకవి D) లింగమగుంట తిమ్మకవి

9. కింది ప్రశ్నలో నిశ్చయ (ని), హేతు (హే) వాక్యాల పరస్పర సంబంధాన్ని గుర్తించండి.

(ని) మౌలికమైన పరిశోధనలకు ఎంతో విలువ ఉంటుంది.

(హే) నూతన సత్యాలు కనుగొంటారు కాబట్టి.

A) (ని) సరికాదు, (హే) సరైంది B) (ని), (హే) రెండూ సరైనవి

C) (ని) సరైంది, (హే) సరికాదు D) (ని), (హే) రెండూ సరికావు

10. కింద ప్రకటనలను గమనించండి. ప్రకటనలను అనుసరించి సరైన సమాధానాన్ని గుర్తించండి.

i. అరిస్టాటిల్ Poetics అనే గ్రంథాన్ని రాశాడు.

ii. సాహిత్య విమర్శనా సిద్ధాంతానికి Poetics ఒక ముఖ్యమైన గ్రంథం.

iii. అరిస్టాటిల్ Poetics విషాదాంత నాటకాన్ని తెలుసుకోవడానికి ఏకైక గ్రంథం.

iv. అరిస్టాటిల్ Poetics గ్రంథం సాహిత్య ప్రయోజనాన్ని విశదీకరించలేక పోయింది.

A) (iii), (iv) B) (ii), (iii) C) (i), (ii), (iii) D. (i), (ii)

11. కొనకళ్ళ వెంకటరత్నం 'బంగారి మావ పాటల'లో నాయిక?

A) ఎంకి B) కోడలు పిల్ల C) ప్రమీల D) ఊర్వశి

12. నిడదవోలు వేంకటరావు రాసిన 'పోతన' (1962) ఏ విమర్శా విధానాన్ని అనుసరించింది?

A) కవిజీవిత కావ్య విమర్శ B) గ్రంథ పరిష్కరణ విమర్శ

C) నిర్మాణవాద విమర్శ D) ప్రతీకాత్మక విమర్శ

13. 'వేయి శబ్ద విచారణము' చేసిన భాషా శాస్త్రవేత్త?

A) కుందూరు ఈశ్వరదత్తు B) కందప్ప చెట్టి

C) తూమాటి దొణప్ప D) లకంసాని చక్రధరరావు

14. తెలుగులో వ్యాస ప్రక్రియపై పరిశోధన చేసినవారు

A) కె. గోపాలకృష్ణారావు B) వేటూరి ఆనందమూర్తి

C) కొలకలూరి ఇనాక్ D) బి.వి. కుటుంబరావు

15. కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం పొందిన విమర్శ గ్రంథాలు?

i) స్వరలయలు ii) జానపద గేయాలు వాఙ్మయ పరిచయం

iii) కవిత్రయము iv) ఆంధ్రుల సాంఘిక చరిత్ర

A) (i), (iv) B) (ii), (iii) C) (iii), (iv) D) (i), (ii)

16. వరాహమిహిరుని బృహత్సంహితలో ఆంధ్రపదం ఏ అర్థంలో వాడబడింది?

A) దిక్కు B) భాష C) దేశం D) జాతి

17. ఒక భాషలోని కవిత్వాన్ని కవిత్వంగా, వాక్యాన్ని వాక్యంగా, పదాన్ని పదంగా మరో భాషలోకి అనువదిస్తే ఆ రెండు భాషల్లోని టెక్స్ట్ ల మధ్య ఈ కింది equivalence ఉంటుంది.

A) Formal equivalence B) Dynamic equivalence

C) Lexical equivalence D) Semantic equivalence

18. 'తిన్నని సూక్తుల ద్విపద రచింతు' అన్నది ఎవరు?

A) తాళ్ళపాక చిన్నన్న B) పాల్కురికి సోమనాథుడు

C) చక్రపాణి D) తాళ్ళపాక అన్నమయ్య

19. "అవధాన విద్య ఆరంభ వికాసాలు" అన్న అంశంపై పరిశోధన చేసినవారు

A) మాడుగుల నాగఫణి శర్మ B) మేడసాని కృష్ణమోహన్

C) కె.వి. రమణాచారి D) రాళ్ళబండి కవితా ప్రసాద్

20. శ్రీనాథుడు తన గురించి 'ఆంధ్రభాష నైషధాబ్జభవుడనని' ఏ కావ్యంలో చెప్పుకున్నాడు?

A) శృంగార నైషధం B) కాశీ ఖండం C) హరవిలాసం D) భీమఖండం

21. "మట్టి తీగలు" కథా సంపుటి రచయిత?

A) బమ్మిడి జగదీశ్వరరావు B) గణేష్ పాత్రో

C) బలివాడ కాంతారావు D) చాగంటి సోమయాజులు

22. ద్రుగ్గాదేవి-దుర్గాదేవిగా మారటానికి కారణం?

A) వర్ణసమీకరణం B) వర్ణలోపం C) వర్ణవిదళనం D) వర్ణవ్యత్యయం

23. గుంటూరు శేషేంద్ర శర్మ పేర్కొనిన రెండవ కవిత్రయం?

A) తిక్కన, జక్కన, శ్రీనాథుడు

B) నన్నయ, తిక్కన, ఎర్రన

C) శ్రీనాథుడు, జక్కన, పిన వీరభద్రుడు

D) ఎర్రన, శ్రీనాథుడు, పినవీరభద్రుడు

24. "అపాయ భయ జుగుప్సా" ఇత్యాది బాల వ్యాకరణ సూత్రంలో అపాయమంటే అర్థమేమిటి?

A) ప్రమాదం B) ఎడబాటు C) పొరపాటు D) తడబాటు

25. 'రాయచూరు యుద్ధము' నవలా రచయిత?

A) చిల్లరిగె శ్రీనివాసరావు B) వేలాల సుబ్బారావు

C) కనకవల్లి భాస్కరరావు D) కేతవరపు వేంకటశాస్త్రి

26. మల్లాది విశ్వనాథ కవిరాజు రాసిన నాటికలు గుర్తించండి?

i) కిర్రు గానుగ ii) వారసత్వం iii) షరాబు iv) అభ్యుదయం

A) (i), (iv) B) (i), (iii) C) (ii), (iv) D) (ii), (iii)

27. శాసనాలు వెలువడిన కాలం ఆధారంగా వరుసను సరిచేయండి.

i. గణపతిదేవుని కోలవెన్ను దానశాసనం

ii. గణపతిదేవుని గారవపాడు శాసనం

iii. దానార్ణవుని మాంగల్లు శాసనం

iv. ప్రతాపరుద్రుని ఉత్తరేశ్వర దానశాసనం

A) iii, i, ii, iv B) i, ii, iii, iv C ) iv, i, iii, ii D) iii, ii, i, iv

28. ఆర్యభాషల్లో అసమాపకక్రియల ప్రాచుర్యం, ఏ భాషల సాహచర్య ఫలితం?

A) ఇండోయూరోపియన్ భాషలు B) ముండా భాషలు

C) ద్రావిడ భాషలు D) సినో– టిబెటన్ భాషలు

29. 'శంభుభిః' ఏ విభక్తికి చెందినది?

A) ప్రథమ B) తృతీయ C) షష్టి D) చతుర్థి

30. 'తెలుగులో గిరిజన గీతాలు' మీద పరిశోధన చేసినవారు?

A) పి. రామకృష్ణ B) పి. సుబ్రహ్మణ్యశాస్త్రి

C) జనపాల శంకరయ్య D) మురళీకృష్ణ

31. పదహారు మంది నాయకులు ఉండే రూపకం ఏది?

A) ప్రహసనం B) ఈహామృగం C) యోగం D) డిమం

32. జయదేవుని 'గీతగోవిందం'లో ఎన్ని కీర్తనలు ఉన్నాయి?

A) 42 B) 24 C) 44 D) 32

33. నన్నయ భారతం ఏ లిపిలో రాయబడింది?

A) నంది నాగరి B) పశ్చిమ చాళుక్య లిపి

C) పూర్వ చాళుక్య లిపి D) దేవనాగరి

34. 'ఇక్' అనగా?

A) ఇ,ఈ,ఎ,ఏ B) ఇ,ఈ C) అ,ఆ,ఇ,ఈ D) ఇ, ఉ, ఋ, ఌ

35. కింది పదబంధాలలో జాతీయాన్ని గుర్తించండి?

A) అమ్మలక్కలు B) తల్లీకూతుళ్ళు

C) అప్పాచెల్లెళ్ళు D) అత్తాకోడళ్ళు

## PART – B

36. "అంద్వవగాగమంబులందప్పు నపదాది స్వరంబు పరంబగునపు డచ్చునకు సంధియగు" అన్న సూత్రానికి కింది వాటిలో ఏది సరైన ఉదాహరణ?

A) అర్థించు B) నట్టిల్లు C) చూడనయితి D) నిగ్గుటద్దము

37. "రవిబింబంబుపమింప బాత్రమగు ఛత్రంబై, శిరోరత్నమై, శ్రవణాలంకృతియై, గళాభరణమై, సౌవర్ణకేయూరమై" అన్న పద్యపాదంలోని అలంకారాన్ని గుర్తించండి?

A) రూపక అలంకారం B) ఉల్లేఖాలంకారం

C) భ్రాంతిమదలంకారం D) అతిశయోక్తి అలంకారం

38. పిల్లలమర్రి పినవీరభద్రుడు శృంగార శాకుంతలంలో ఏ పుర వర్ణన చేశారు?

A) హస్తినాపురం B) అరుణాస్పదపురం

C) అవంతిపురం D)మధురా పురం

39. శ, ష, స లు తప్ప సరళ, స్థిరాలకు ముందున్న విసర్గ ఎలా మారుతుంది?

A) ఐగా B) ఓగా C) ఎగా D) ఔగా

40. 'సిద్ధి' నవలా రచయిత ఎవరు?

A) భూతం ముత్యాలు B) కాలువ మల్లయ్య C) వేముల ఎల్లయ్య D) అల్లం రాజయ్య

41. 'ఆముక్తమాల్యద'కావ్య అవతారికలో ఇష్టదేవతా స్తుతి క్రమం?

A) పాంచజన్యం, నందకం, కౌమోదకి, సారంగం, సుదర్శనం

B) నందకం, కౌమోదకి, సారంగం, సుదర్శనం, పాంచజన్యం

C) కౌమోదకి, సారంగం, సుదర్శనం, నందకం, పాంచజన్యం

D) నందకం, కౌమోదకి, పాంచజన్యం, సారంగం, సుదర్శనం

42. కింది వాటిలో అబ్బూరి రామకృష్ణారావు రాసిన ఖండకావ్యాలను గుర్తించండి?

i) నదీ సుందరం ii) మాతృభూమి iii) ఆత్మలహరి iv) కాపు పాట

A) (i), (iv) B) (ii), (iii) C) (ii), (iv) D) (i), (ii)

43. విశ్వనాథ వారి శైలిని 'పాషాణ పాకం' అని అభివర్ణించినవారు?

A) మల్లాది రామకృష్ణశాస్త్రి B) వేటూరి ప్రభాకరశాస్త్రి

C) చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రి D) జలసూత్రం రుక్మిణీనాథశాస్త్రి

44. ఈ అంశాలను గమనించండి. వీటిలో ఏవి సరైనవి?

i. తెలుగులో పరుష, సరళాలకు ముందు అనుస్వారం వస్తుంది.

ii. క్రీ.శ. ఒకటో శతాబ్దినుంచి అనుస్వారం తెలుగు వాడుకలోకి వచ్చింది.

iii. ఆర్యభాషల ప్రభావంతో ఈ సంప్రదాయం తెలుగులోకి వచ్చింది.

iv. వాక్యం అనుస్వారంతో ప్రారంభంకావడాన్ని పండితులు సమర్థించారు.

A) i, ii    B) iii, iv    C) i, iii    D) i, iv

45. 'ప్రజాకవికి బహిరంగ లేఖ'ను రాసినది?

A) కుందుర్తి ఆంజనేయులు    B) కె.వి.రమణారెడ్డి

C) శ్రీరంగం శ్రీనివాసరావు    C) బెల్లంకొండ రామదాసు

46. ఆరుద్ర కవిత్వంపై ఏ పాశ్చాత్య కవుల ప్రభావం ఉంది?

i. వర్డ్స్ వర్త్    ii. టి. ఎస్. ఇలియట్    iii. షెల్లీ    iv. డైలాన్ థామస్

A) (i), (iv)    B) (ii), (iii)    C) (ii), (iv)    D) (i), (ii)

47. సరైన జతలను గుర్తించండి.

i. వర్ణాధిక్యం    అ. metathesis

ii. ఆదిస్వరాగమం    ఆ. apocope

iii. వర్ణవ్యత్యయం    ఇ. epenthesis

iv. పదాంత స్వరలోపం    ఈ. Prosthesis

A) i. ఇ ii. ఈ iii. ఆ iv. అ    B) i. ఆ ii. అ iii. ఇ iv. ఈ

C) i. అ ii. ఆ iii. ఇ iv. ఈ    D) i. ఇ ii. ఈ iii. అ iv. ఆ

48. 'సాహిత్య పరిచయం' రచయిత?

A) కొడవటిగంటి కుటుంబరావు    B) ఇంద్రగంటి శ్రీకాంతశర్మ

C) ఆర్.ఎస్. సుదర్శనం    D) జి. వి. సుబ్రహ్మణ్యం

49. 'Practical Criticism' ని తెలుగు లో ఏమంటారు?

A) స్వభావ వాద విమర్శ B) గతితార్కిక విమర్శ

C) కావ్య శిల్ప విమర్శ D) ప్రతీకాత్మక విమర్శ

50. 'పనస' అనే ప్రాకృత భవానికి సంస్కృత మూల రూపం?

A) పంచవింశతి B) పణ్ణాసా C) పన్నాస D) పఞ్చాశత్

51. 'నవ్య కవితా సనాథునిగా' శ్రీనాథుడిని ప్రశంసించినవారు?

A) రాధామాధవకవి B) పెదపాటి సోమన్న

C) సోమనాథ సోమయాజి D) చెన్నమ రాజు

52. స్వభావోక్తియే సర్వాలంకార బీజ భూతమన్నవారెవరు?

A) దండి B) మమ్మటుడు C) భామహుడు D) వామనుడు

53. శ్రీకృష్ణదేవరాయలు 'శిరీష కుసుమపేశల సుధామయ' అని ఎవరిని కీర్తించారు?

A) ధూర్జటి B) నంది తిమ్మన C) పెద్దన D) తెనాలి రామకృష్ణుడు

54. 'నన్ను అడగండి' పేరుతో కాలమ్ రాసినవారు?

A) అల్లం నారాయణ B) మాలతీ చందూర్

C) గొల్లపూడి మారుతీరావు D) కుప్పిలి పద్మ

55. 'నూరు తెలంగాణ నానీలు' రచయిత?

A) ద్వానా శాస్త్రి B) గోపాలరావు

C) కోట్ల వెంకటేశ్వరరెడ్డి D) సోంపల్లి వెంకటసుబ్బయ్య

56. తెలుగులో తొలి ధర్మశాస్త్ర గ్రంథం?

A) విజ్ఞానేశ్వరీయము B) చారుచర్య

C) సర్వ లక్షణ సార సంగ్రహము D) సకల నీతి సమ్మతము

57. పురవరి అనే పదానికి శాసనార్థం?

A) వ్యవసాయాధికారి B) సైన్యాధికారి

C) గ్రామ పాలనాధికారి D) పన్నులు వసూలు చేసే అధికారి

58. ఆంగ్ల సాహిత్యంలో మొట్ట మొదట "BALLADS" సేకరించి ప్రకటించనది ఎవరు?

A. William Shenstone B. Thomas Percy

C. Joseph Ritson D. William Mother well

59. ఈ కింది వారిలో పెద్దమ్మ సంతానం ఎవరు?

i. భక్తిరన్న ii. అగుమంచి iii. కాటమరాజు iv. పాపనూక

A) (i), (ii) B) (ii), (iii) C) (i), (iv) D) (iii), (iv)

60. R S Boggs విభజనలోని N, P అక్షరాల విభజనను గుర్తించండి?

i. పాటలు ii. నమ్మకం iii. ఆటలు iv. ఆహారం

A) (i), (iii) B) (ii), (iii) C) (ii), (iv) D) (iv), (i)

61. కవిని 'అకారణ బంధువు' అని వర్ణించిన కవి పేరు?

A) నన్నయ B) సంకుసాల నృసింహకవి

C) దేవులపల్లి కృష్ణశాస్త్రి D) తిక్కన

62. కావ్యంతు జాయతే జాతుకస్యచిత్ ప్రతిభావత: అన్నదెవరు?

A) దండి B) భామహుడు

C) మమ్మటుడు D) రాజశేఖరుడు

63. "నలుగుకురారా శ్రీనందకుమార, నలుగురిలోనా ఉండు రామయ్య" – ఈ జానపదగేయంలోని తాళగతిని గుర్తించండి?

A) సంకీర్ణగతి B) మిశ్రగతి C) ఖండగతి D) త్రిశ్రగతి

64. సరైన జతలను గురించండి–

| | |
|---|---|
| i. పూండ్ల రామకృష్ణయ్య | అ. రాజయోగి |
| ii. మంత్రిప్రగడ భుజంగరావు | ఆ. చింతామణి |
| iii. గురజాడ శ్రీరామమూర్తి | ఇ. అముద్రిత గ్రంథ చింతామణి |
| iv. న్యాపతి సుబ్బారావు | ఈ. మంజువాణి |
| | ఉ. సరస్వతి |

A. i. ఈ ii. ఇ iii. ఆ iv. అ B. i.ఉ ii. ఆ iii. అ iv. ఈ

C. i. ఇ ii. ఈ iii. అ iv. ఆ D. i. అ ii. ఆ iii. ఉ iv. ఈ

65. "తుదచుక్క పేరిటి తొయ్యలి పెనిమిటి" అంటే ఎవరు?

A) సుగ్రీవుడు B) బలరాముడు C) లక్ష్మణుడు D) అర్జునుడు

66. వేదం వేంకటరాయశాస్త్రి పరిచయం చేసిన పాత్రోచిత భాష స్థానం

A) వ్యావహారికం B) గ్రాంథికం C) ప్రాచీనం D) ప్రమాణం

67. ప్రాఙ్నన్నయ యుగానికి, నన్నయ యుగానికి నామపదాల్లో వచ్చిన మార్పులు

A) వలువ - వలువు B) వాల్మీకుడు - వాల్మీకి

C) నెయ్యి - నేయి D) పొద – పొదరు

68. 'ఐదువరాలు' అనే పదంలోని అర్థపరిణామం

A) అర్థవ్యాకోచం B) లోకనిరుక్తి C) సభ్యోక్తి D) లక్ష్యార్థసిద్ధి

69. చెఱ్+చెఱువ లోని చెఱ్ అంటే అర్థం

A) నల్ల B) ఎఱ్ర C) ఇసుక D) బురద

70. 'మదుం' అనే కళింగ మాండలిక పదానికి అర్థం

A) మతింపు B) మోట C) చెరువు D) తూము

# University of Hyderabad
## Entrance Examinations - 2020

School/Department/Centre : Humanities/ Telugu
Course/Subject : Ph.D./Telugu (Y - 77)

| Q.No. | Answer | Q.No. | Answer | Q.No. | Answer | Q.No. | Answer |
|---|---|---|---|---|---|---|---|
| 1 | C | 26 | B | 51 | B | 76 | |
| 2 | A | 27 | A | 52 | A | 77 | |
| 3 | D | 28 | C | 53 | C | 78 | |
| 4 | C | 29 | B | 54 | B | 79 | |
| 5 | B | 30 | A | 55 | C | 80 | |
| 6 | A | 31 | D | 56 | A | 81 | |
| 7 | C | 32 | B | 57 | D | 82 | |
| 8 | A | 33 | C | 58 | B | 83 | |
| 9 | B | 34 | D | 59 | D | 84 | |
| 10 | D | 35 | A | 60 | C | 85 | |
| 11 | B | 36 | A | 61 | B | 86 | |
| 12 | A | 37 | B | 62 | B | 87 | |
| 13 | B | 38 | A | 63 | A | 88 | |
| 14 | C | 39 | B | 64 | C | 89 | |
| 15 | A | 40 | C | 65 | B | 90 | |
| 16 | C | 41 | A | 66 | A | 91 | |
| 17 | A | 42 | C | 67 | D | 92 | |
| 18 | B | 43 | D | 68 | B | 93 | |
| 19 | D | 44 | C | 69 | B | 94 | |
| 20 | C | 45 | B | 70 | D | 95 | |
| 21 | A | 46 | C | 71 | | 96 | |
| 22 | D | 47 | D | 72 | | 97 | |
| 23 | C | 48 | B | 73 | | 98 | |
| 24 | B | 49 | C | 74 | | 99 | |
| 25 | D | 50 | D | 75 | | 100 | |

Note/Remarks:

**Signature**
**School/Department/Centre**